క్లుప్తంగా

క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న తండావాసులు

కుంటాల: మండలంలోని దౌనెల్లితండాలో ఆదివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు సీఎం కేసీఆర్ పట్టాల పంపిణీ చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమద్, కోఆప్షన్ సభ్యులు గౌస్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేందర్, సొసైటీ డైరెక్టర్ పాండు, అనిల్, నరేందర్, దేవిదాస్, అనిల్, శ్యాంరావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కుంటాల: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఓలా సర్పంచ్ కనీస్ ఫాతిమా పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఓలా విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటి మాట్లాడారు. ఎంపీటీసీ కట్ట రవి, సత్యసాయి సేవా సమితి జిల్లా యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజు, రోజా, వాణి, రవీందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అడెల్లి ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం ఇస్తున్న గంగాధర్, భోజమ్మ

సారంగపూర్: ప్రసిద్ధి గాంచిన మండలంలోని శ్రీఅడెల్లి మహాపోచమ్మ ఆలయానికి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బూస భోజన్న, నర్సమ్మ, గంగాధర్, భోజమ్మ రూ.20వేల నగదును ఆదివారం విరాళంగా అందజేశారు. దాతలను అ ర్చకు డు శ్రీనివాసశర్మ, ఆలయ రెనోవేషన్ కమిటీ అధ్యక్షుడు ఆయిటి చందు, ఆలయ అసిస్టెంట్ రమణారావు సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

వాహనాలు తనిఖీ

ముధోల్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సాయికిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అతివేగంగా, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీరందించాలి


మాట్లాడుతున్న మోహన్‌రావు పటేల్

లోకేశ్వరం: భైంసాలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టు నుంచి చివరి ఆయట్టుకు నీరు అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని బిలోలి గ్రామంలో పల్లెపల్లెకు బీజేపీ గడపగడపకూ మోహన్‌రావు పటేల్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో పేదలు ఇబ్బంది పడుతున్నారని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్‌పటేల్, లింగాల పోతన్న, నరహరి, అనిల్, భూమన్న ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	110
వంకాయ	60
బెండకాయ	60
పచ్చిమిర్చి	120
కాకరకాయ	70
బీరకాయ	60
క్యారెట్	120
గోరుచిక్కుడు	50
కొత్తిమీర	120
అల్లం	200
ఎల్లిగడ్డ	140
ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : స్పై
నారాయణ : ఆదిపురుష్

సీసీ శిథిలం.. ప్రజలకు నరకం

- నాణ్యత లోపించి కంకరతేలిన రోడ్లు
- కుభీర్ మండలంలోని గ్రామాల్లో అధ్వానంగా నిర్మాణం
- రాకపోకలకు ప్రయాణికుల ఇబ్బంది
- మరమ్మతులు చేయించాలని వేడుకోలు


దార్‌కుభీర్‌లో కంకర తేలిన సీసీ రోడ్డు


మూడు నెలలకే దెబ్బతిన్న కుభీర్‌లోని వైశ్యకాలనీ సీసీ రోడ్డు

కుభీర్: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు కంకరలేచి అధ్వానంగా మారాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పనుల్లో నాణ్యత లోపించిందని.. వెంటనే మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు.

మూడు నెలల కిందటి రోడ్లు అధ్వానం..

మూడు నెలల కిందట(మార్చిలో) కుభీర్‌లోని జైన లాభ్ గల్లీతోపాటు చిన్నహనుమాన్ మందిరం నుంచి వైశ్యకాలనీ వరకు వేసిన సీసీ రోడ్లు దుమ్ము లేచిపోయి కంకర తేలాయి. కుభీర్‌లోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు తక్కువ మందంతో నిర్మించడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు విమర్శిస్తున్నారు.

రెండేళ్ల కిందట మండల కేంద్రంలోని కొత్తకాలనీలో వేసిన సీసీ రోడ్లు ప్రస్తుతం గుంతలమయంగా మారాయి. దార్ కుభీర్, మార్లగొండ గ్రామాల్లోనూ దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దొడర్నా, బెల్గాం, కుభీర్ గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లు అధ్వానంగా ఉండటంతో కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

నాసిరకం ఇసుక వాడటమే కారణం..

సీసీ రోడ్లు ఇలా తేలిపోవడానికి కారణం నాసిరకమైన పనులే. నాసిరకం ఇసుక వాడటం, ఇసుక దొరకనప్పుడు డస్ట్ పౌడర్ వాడటంతో క్యూరింగ్ సరిగా చేయకపోవడం, సిమెంట్ విషయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమని పలువురు పేర్కొంటున్నారు. సీసీ రోడ్లు ఒకటి.. రెండేళ్లకే అధ్వానంగా మారాయి. పలు చోట్ల మంజూరైన నిధులతో పాతరోడ్డుపై మళ్లీ సీసీ రోడ్లు నిర్మించి బిల్లులు తీసుకుంటున్నారు. కాని పనుల్లో మాత్రం నాణ్యత పాటించడం లేదు.

చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..

మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు దెబ్బతింటున్నా.. అధికారులు మాత్రం మరమ్మతులు చేయించడం లేదు. మార్చిలో రోడ్లను నాసిరకంగా నిర్మించడంతో ఇప్పుడే దెబ్బతిన్నాయి. పలువురు వాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్నా.. మామూళ్ల మత్తులో అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటికే కుభీర్‌లో మూడు, బయటి గ్రామాల్లో ఏడు సీసీ రోడ్లు దెబ్బతిన్నట్లు గుర్తించాం. ఫిర్యాదులు వస్తున్న గ్రామాల్లోనూ త్వరలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

– సూర్యతేజ, పీఆర్ ఏఈ, కుభీర్


మండల పరిషత్ కార్యాలయం ముందు దుస్థితి

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


కుంటాలలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

కుంటాల: బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ముధోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుంటాలలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇందులో బీఆర్ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, సర్పంచ్ సమత, జెడ్పీటీసీ గంగామణి బుచ్చన్న, పీఏసీఎస్ చైర్మన్ గజ్జారాం, సర్పంచులు ప్రదీప్‌కుమార్, మల్లేష్, హైమద్, కిషన్, వెంకటేశ్, మహేశ్, ముత్యంరావు, రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలోని శ్రీ గజ్జలమ్మ ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన రెండు సత్రాలను ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. జుట్టు నారాయణ, జుట్టు నరేందర్ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు రూ.ఐదు లక్షలతో రెండు సత్రాలను వారి కుటుంబసభ్యులు ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ జుట్టు శైలజ, ఎస్టీయూ జిల్లా బాధ్యుడు జుట్టు గజేందర్ నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంటాల ఇలవేల్పు గజ్జలమ్మ ఆలయానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో రూ.60 లక్షలు మంజూరు చేశామన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్యాత్మిక తెలంగాణ కోసం రూ.1000 కోట్లతో యాదాద్రి ఆలయం సుందరీకరించారన్నారు. కొండగట్టు, వేములవాడ, బాసర, అడెల్లి మహాపోచమ్మ ఆలయాలకు నిధులు కేటాయించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సర్పంచ్ సమతవెంకటేశ్, ఎంపీపీ గజ్జారాం యాదవ్, జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, పీఏసీఎస్ చైర్మన్ సట్లగజ్జారాం, దాతలు జుట్టు శైలజ–గజేందర్, సీఐ నైలు, ఎస్సై హన్మాండ్లు, జుట్టు లక్ష్మణ్, జుట్టు మహేందర్, జుట్టు దేవేందర్, జుట్టు మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు


లక్ష్మణచాంద: వడ్యాల్‌లో భక్తుల సందడి


ధనిలో బోనాలు తీసుకెళ్తున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్, లక్ష్మణచాంద, పార్‌పెల్లి, పీచర గ్రామాల్లో గ్రామదేవతలకు మొక్కులు చెల్లించారు. పీచర సమీపంలోని గోదావరి నదిజలాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిమలకు అభిషేకం నిర్వహించారు.

సారంగపూర్: మండలంలోని ధని గ్రామంలో ఆదివారం బోనాలతో వెళ్లి గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా ముత్యాల పోచమ్మ, పొలిమేర పోచమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో అమ్మవార్లకు సల్లనంబళ్లు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పెద్దమ్మతల్లికి పూజలు

ఖానాపూర్: మండలంలోని సింగాపూర్ పెద్దమ్మతల్లి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వానాకాలం ప్రారంభానికి ముందు ప్రతీ ఆది, గురువారాల్లో భక్తులు ఇక్కడ పూజలు చేయడం ఆనవాయితీ. ఆదివారం పట్టణానికి చెందిన మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం, కౌన్సిలర్లు, నాయకులు కురుమ శ్రీనివాస్, పరిమి సురేశ్, జన్నారపు శంకర్, ముత్యం, గణేశ్, తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దమ్మతల్లి ప్రతిష్ఠాపన మహోత్సవం

లోకేశ్వరం: మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేదపండితులు గురుమంచి చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో దేవతామూర్తుల ఊరేగింపు, మహాగణపతి పూజ, పుణ్యవచనం, యాగశాల నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య, దీక్షాపరులు కపిల్, నవీన్, ఆలయ కమీటి సభ్యులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్, ధర్మోరా, పంచగుడి, గొడిసెరా, కన్కపూర్, రాజూర తదితర గ్రామాల్లో ఆదివారం ఆరెల్లి మైసమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. గోదావరి జలాలు తీసుకొచ్చి ముత్యాలమ్మ, మహాలక్ష్మి మందిరంలో ప్రతిమలకు జలాభిషేకం చేశారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని పాక్‌పట్ల, మాదాపూర్ గ్రామాల్లో ఆదివారం వీడీసీ ఆధ్వర్యంలో గంగనీళ్ల జాతర ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్‌తో కలిసి పాక్‌పట్లలో పాల్గొన్నారు. గంగాజలం తీసుకొచ్చి గ్రామదేవతల ప్రతిమలకు అభిషేకం నిర్వహించారు. సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ బంటు ముత్యం, ఎంపీటీసీ సుమలత తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలి


ఏఈకి సమస్యలు వివరిస్తున్న నేతలు

ఖానాపూర్: పట్టణంలోని రెండు, నాలుగో వార్డులతోపాటు పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలను నిర్మించాలని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం అన్నారు. ఆదివారం మున్సిపల్ ఏఈ తిరుపతి, పలువురు కౌన్సిలర్లతో కలిసి వార్డుల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రెయినేజీలకు ప్రతిపాదనలు సిద్ధం ఉన్నతాధికారులకు పంపాలని వారు కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు కావలి సంతోశ్, జన్నారపు శంకర్, కుర్మ శ్రీనివాస్, పరిమి సురేశ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేశ్ తదితరులు ఉన్నారు.

వైద్యుడికి సన్మానం

నిర్మల్‌ఖిల్లా: జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంవో వేణుగోపాలకృష్ణను ఆదివారం నిర్మల్‌రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోస్టుమార్టం, మెడికో లీగల్ విషయాల్లో ఎందరికో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్‌రూరల్ ఎస్సై చంద్రమోహన్, ఏఎస్సై నర్సయ్య, లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు జగ్మాల్, గౌస్, అనిల్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

గోసంరక్షకుడి కుటుంబానికి చేయూత


పరామర్శిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ముధోల్: ఇటీవల మహారాష్ట్రలోని శివుని గ్రామం వద్ద ఆవులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులు.. గోసంరక్షకులపై దాడి చేయగా కుభీర్ మండలం సాంగ్వి గ్రామానికి చెందిన శేఖర్ మృతి చెందాడు. కాగా ఆదివారం ముధోల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి శేఖర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.25వేలు, నిత్యావసర సరుకులను అందజేశారు. వారు మాట్లాడుతూ అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు సుదర్శన్, ఐడియా సతీశ్, ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, గడ్డం సుభాష్, రమేశ్, హరీశ్, దీక్షిత్, బాలాజీ, పోతన్న, జీవన్, లస్మన్న, నరేశ్, యోగేశ్ ఉన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జిగా హైదర్


నియామక పత్రం అందుకుంటున్న హైదర్

నిర్మల్‌టౌన్: ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జి క న్వీనర్‌గా సయ్యద్ హైదర్ నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఇన్‌చార్జి కన్వీనర్ దిద్ది సుధాకర్ ఆదివారం నియామక పత్రం హైదర్ కు అందించారు. ఈసందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇందులో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



కుంటాల: కుంటాల నుంచి దౌనెల్లి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. విద్యుత్ పరికరాలు చేతికి అందే ఎత్తులోనే ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఒకేసారి రెండు వాహనాలు వస్తే ఇబ్బందులే. విద్యుత్ అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: శివప్రసాద్, ఏఈ, సెల్ : 94408 11713

అనుమతులు రాకనే రోడ్ల నిర్మాణం ఆలస్యం

- ఎమ్మెల్యే రేఖానాయక్


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కడెం: కేంద్ర ప్రభుత్వం నుంచి అటవీ అనుమతులు రాకనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణం ఆలస్యం అవుతుందని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపూర్ నుంచి సర్సాపూర్ గ్రామం వరకు రూ.రెండు కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీక్ అహ్మద్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్, సర్పంచ్ బాదురావు, లచ్చన్న, మల్లారెడ్డి, రాజేశ్ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం


చెక్కును అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

లోకేశ్వరం: మండలంలోని మన్మద్‌లో గంగా మాత ఆలయ నిర్మాణానికి గ్రామంలోని పలువురు ప్ర భుత్వ ఉద్యోగులు రూ.లక్ష చెక్కును ఆదివారం అందించారు. గ్రామానికే చెందిన పోషన్న, సుజాత, రవీందర్, తోకల శ్రీధర్.. గంగాపుత్ర సంఘం సభ్యులకు చెక్కు అందించి నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు గంగపుత్ర సంఘం సభ్యులు ఉన్నారు.

ఘనంగా భీమన్న ఉత్సవాలు


బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు


హావర్గలో పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని కల్లూరులో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం భీమన్న ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు, బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని ఆలయంలో మొక్కుకున్నారు.

లోకేశ్వరం: మండలంలోని హావర్గ గ్రామంలో ఆదివారం భీమన్న పండుగను నాయక్‌పోడ్ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం భీమన్న ప్రతిమలను వీధుల్లో ఊరేగించి పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం నా యకులు సునీల్, రవి, భీమన్న, దేవన్న, భీముడు, దత్తు, ముత్తన్న, గంగాధర్, నాగేందర్ పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలు


భజన చేస్తున్న సాయి భక్తులు


కుంటాల: కల్లూర్‌లో వేడుకల్లో భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ గండిరామన్న సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడా రు. గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం ఉ దయం బాబాకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, మధ్యాహ్న హారతి, అన్నదానం ఉంటుందన్నారు. వేడుకలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు హాజరవుతారని పేర్కొన్నారు. భక్తులు తరలిరావాలని కోరారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ శ్రీ దత్త వెంకటసాయి ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభమయ్యాయి. భజనతోపాటు బాబాకు అభిషేకం, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

సీఐకి సన్మానం

కుంటాల: మండలకేంద్రానికి వచ్చిన భైంసారూరల్ సీఐ నైలును ఆదివారం మండలంలోని సర్పంచ్‌లు సన్మానించారు. సర్పంచుల సంఘం మండల కన్వీనర్ ప్రదీప్‌కుమార్, సర్పంచులు సమత వెంకటేష్, మల్లేష్ ,హైమద్, దాసరి కిషన్, హైమద్ పాషా, శంకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కుభీర్: మండలంలోని పార్డి(బి)గ్రామానికి చెందిన కొల్కొండ రాకేశ్‌కు రూ.37,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్ప ఆదివారం అతడికి చెక్కు అందించారు. బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, ఉపసర్పంచ్ లింబాంద్రి, సురేశ్, రమేశ్, మిలింద్ తదితరులు ఉన్నారు.